క్లుప్తంగా

రేపు కీళ్ల వ్యాధుల ఉచిత వైద్య సలహా శిబిరం

గుంటూరు మెడికల్: సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ హైదర్ బెన్షన్ అండ్ డయాబెటిక్ క్లబ్, మాన వత సర్వీసుంద సేవా సంస్థ సంయుక్తంగా ప్రతి నెలా రెండో ఆదివారం నిర్వహిస్తున్న స్పెషలి స్టుల ఉచిత వైద్య శిబిరంలో భాగంగా ఆది వారం కీళ్ల వ్యాధుల ఉచిత వైద్య సలహా శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆయా సంస్థల అధ్య క్షులు డాక్టర్ టి. సేవకుమార్, పావులూరి రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 8గంటల నుంచి 10గం టల వరకు బ్రాడీపేట 2/1లోని ఎస్‌హెచ్ఓ భవనంలో నిర్వహించే సలహా శిబిరంలో రుమ టాయిడ్ ఆర్థరైటిస్, గౌట్, లూపస్ ఎరిత మేటస్, ఏక్సలైజింగ్ స్పాండిలైటిస్, స్కైరో డెర్మ, ఆస్టియోపోరోసిస్ వంటి సమస్యలపై ప్రముఖ రుమటాలజిస్ట్ డాక్టర్ ప్రత్యూష రాజ వరపు ప్రసంగంతో పాటు వైద్య సలహాలు అం దజేస్తారని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని వారు కోరారు.

యువతి ఆత్మహత్య

గుంటూరు ఈస్ట్: యువతి ఆత్మహత్యపై పోలీ సులు కేసు నమోదు చేశారు. అరండల్‌పేట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శేఖం గిణినగర్ 7వ లైనుకు చెందిన మహిళా దుర్గా(రాణి (18) శుక్రవారం ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మృతికి కారణాలు తెలియదేదని పోలీసులు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కేఎల్‌యూకు ఐఎస్ఓ గుర్తింపు

– వీసీ డాక్టర్ జి.పార్థసారథి వర్మ



తాడేపల్లి రూరల్: తాడేపల్లి రూరల్ పరిధిలోని వడ్డేశ్వరం కేఎల్ యూనివర్సిటీ ఐఎస్‌ఓ సర్టిఫి కేట్ పొందినట్లు వీసీ డాక్టర్ జి.పార్థసారథి వర్మ తెలిపారు. శుక్రవారం యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సుస్థిరత, సమర్థవం తమైన వనరుల నిర్వహణపై నిబద్ధత దృష్ట్యా ఐఎస్ఓ 14001:2015, ఐఎస్ఓ 50001:2018 గుర్తింపు పొందిందని తెలిపారు. ఇది తమ వర్సిటీకి ముఖ్యమైన మైలురాయిగా పేర్కొన్నారు. కార్యక్రమంలో వర్సిటీ ప్రొ వైస్ చాన్స్‌లర్లు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్. వెంకటరామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణానదిలో గుర్తు తెలియని మహిళ మృతదేహం

తాడేపల్లిరూరల్: తాడేపల్లి పోలీస్‌స్టేషన్ పరి ధిలోని కృష్ణానది వద్ద ప్రాంతంలో గుర్తు తె లియని మహిళ మృతదేహాన్ని శుక్రవారం స్థాని కులు కనుగొన్నారు. స్థానికుల సమాచారం మేరకు ఎస్ఐ రమేష్ సంఘటనా స్థలానికి వెళ్లి నీటిలో ఉన్న మృతదేహాన్ని వెలికి తీశారు. ఆయన మాట్లాడుతూ గుర్తు తెలియని మహిళ కనకదుర్గ వారధిపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకుని ఉంటుందని భావిస్తున్నామని, వ్య క్తులు వద్ద నుంచి ఎటువంటి వివరాలు లభిం చలేదని తెలిపారు. మృతురాలి మేనుపై లైట్ బ్లూకలర్ టీర, పైన గోల్డ్ కలర్ అద్దకలు, ఎర్రపూలు ఉన్నాయని, ఒంటిపై రోల్డ్ గోల్డ్ చైన్, గాజులు, కమ్మలు ధరించి ఉందన్నారు.

మద్యం తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

తెనాలి రూరల్ : నిబంధనలకు విరుద్ధంగా మద్యం తరలిస్తున్న వ్యక్తిని స్పెషల్ ఎన్‌ఫోర్స్ మెంట్‌బ్యూరో అధికారులు అదుపులోకి తీసు కున్నారు. తెనాలి ఎస్ఈబీ ఇన్‌స్పెక్టర్ ఏపీ చలం ఆధ్వర్యంలో సిబ్బంది శుక్రవారం తెనాలి మం డలం కొలకలూరు వద్ద తనిఖీలు నిర్వహిం చారు. ఓ వ్యక్తి వద్ద 13 క్వార్టర్ల మద్యం సీసాలు లభించడంతో వాటిని స్వాధీనం చేసుకుని అతన్ని అదుపులోకి తీసుకున్నారు.

'మేమంతా సిద్ధం'కు మేము సైతం



చేబ్రోలు: ఏటుకూరులో జరిగిన మేమంతా సిద్ధం సభకు శుక్రవారం చేబ్రోలు మండలం నుంచి వైఎస్సార్ సీపీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. ఏటుకూరు బైపాస్ వద్ద జరిగిన సభ, అనంతరం బుడంపాడు బైపాస్ వద్ద రోడ్ షోలకు మండల పరిధిలోని అన్ని గ్రామాల నుంచి పార్టీ నాయకులు, అభిమానులు, కార్యక ర్తలు బస్సులు, కార్లు, ద్విచక్ర వాహనాల ద్వారా అధిక సంఖ్యలో తరలివెళ్లారు. నారా కోడూరు గ్రామ సమీపంలో జడ్పీ వైస్ చైర్మన్ బత్తుల అనూరాధ, వేజెండ్ల సొసైటీ అధ్యక్షుడు చందు సాంబశివరావు ఇతర నాయకులు పార్టీ శ్రేణులతో కలిసి ర్యాలీగా తరలివెళ్లారు.

ఉత్సాహంగా సిద్ధం సభకు..

పెదకాకాని: మేమంతా సిద్ధం సభను విజయ వంతం చేసేందుకు పెదకాకాని మండలం నుంచి వైఎస్సార్‌సీపీ శ్రేణులు పెద్ద ఎత్తున తర లివెళ్లారు. వైఎస్సార్ సీపీ పొన్నూరు ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి మురళీకృష్ణ సారథ్యంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, ప్రజాప్రతిని ధులు, కార్యకర్తలు, అభిమానులు పార్టీ జెం డాలు చేతపట్టి బయలుదేరారు.

'మేమంతా సిద్ధం' బస్సు యాత్రకు బ్రహ్మరథం

- జై జగన్ అంటూ ప్రజలు నినాదాలు
- పూలు జల్లి ఘన స్వాగతం

నగరంపాలెం: సీఎం వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన బస్సు యాత్రకు నల్లపాడు కాలువ సెం టర్ వద్ద ప్రజలు బ్రహ్మరథం పట్టారు. రోడ్డుకు ఇరువైపులా నిలబడి పూలు జల్లి స్వాగతం పలి కారు. జై జగన్.. జై జగన్ అంటూ నినాదాలు చేశారు. జగనన్నను చూసేందుకు ఫిరంగిపురం కం డ్రిక గ్రామానికి చెందిన కాపు సామాజిక వర్గానికి చెందిన దాసరి శివాంజనేయులు, తాటి చం ద్రయ్య, కంబాల రాంబాబు తదితరులు బస్సులో నల్లపాడు కాలువ సెంటర్కు చేరుకు న్నారు. మధ్యాహ్నం అక్కడే సమీపంలోని ఖాళీ స్థలంలో కూర్చుని భోజనాలు చేశారు. జగన్‌పై ఉన్న ప్రేమతో ఆయన్ను చూసేందుకు బస్సులో ఇక్కడికి వచ్చామని చంద్రయ్య సంతోషం వ్యక్తం చేశారు. శ్రీనివాసకాలనీకి చెందిన వృద్ధులు, మహిళలు, చిన్నారులు పెద్దఎత్తున కాలువ సెం టర్‌కు చేరుకున్నారు. నెలనెలా ఇంటింటికి వలం టీర్లతో పింఛన్ పంపించే జగనన్నను చూడకపోతే ఎలా ? అంటూ ఆదే గ్రామానికి చెందిన కె.శిరి పతమ్మ అనే వృద్ధురాలు ఆనందం వ్యక్తం చేసిం ది. ఇక వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి వేషధారణలో గుం టూరు సంగడిగుంటకు చెందిన చిరిగిరి చరణ్ ప్రభాకర్ ఆ ఏరియాలో టాప్‌లెస్ జీపుపై ప్రచారం చేశారు. చెల్లెమ్మ, అక్కమ్మ అంటూ వైఎ స్.రాజశేఖర్‌రెడ్డి అనుకరణతో మాట్లాడుతూ మరింత ఉత్తేజపరిచారు. వైఎస్సార్‌సీపీ నాయ కులు దుగ్గెంపూడి యోగేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ, తాగునీటి అందజేశారు. గుం టూరు నగరంలోని 21వ డివిజన్ పరిధిలోని కొం డా వెంకటప్పయ్య కాలనీలోనూ స్థానికులు సీఎం వైఎస్.జగన్‌కు పూలు జల్లుతూ అడుగడు గునా ఘన స్వాగతం పలికారు.

కదం తొక్కిన చల్లావారిపాలెం, నల్లపాడు శ్రేణులు

కొరిటెపాడు(గుంటూరు): గుంటూరు సిద్ధం సభకు వెళుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగ న్మోహన్‌రెడ్డికి శుక్రవారం గుంటూరు రూరల్ మండలంలోని చల్లావారిపాలెం, నల్లపాడులలో వైఎస్సార్ సీపీ శ్రేణులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలోని చల్లా వారిపాలెం, నల్లపాడు గ్రామాల వైఎస్సార్ సీపీ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహిం చిన మేమంతా సిద్ధం ఎన్నికల ప్రచార బహిరంగ సభకు ఆయా గ్రామాల్లోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. 27వ డివిజన్ కార్పొరేటర్ చల్లా రాజ్యలక్ష్మి, చల్లా వారిపాలెం సర్పంచ్ ఆర్.సాంబశివారెడ్డి, పార్టీ డివిజన్ అధ్యక్షుడు దుగ్గెంపూడి యోగేశ్వరరెడ్డి,



సభా వేదిక వద్ద అభిమానులు, కార్యకర్తల సందడి





ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డిని చూసేందుకు వర్షం కురుస్తున్నా లెక్క చేయకుండా వేచిఉన్న అభిమానులు



మహానేత వైఎస్. రాజశేఖర్‌రెడ్డి వేషధారణలో చరణ్ ప్రభాకర్

దారులన్నీ సిద్ధం సభ వైపే..



సభకు వెళ్తున్న వారికి దారిలో మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న పార్టీ నాయకులు

గుంటూరురూరల్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు మేమం తా సిద్ధమంటూ ఏటుకూరు బైపాస్‌లో జరిగే మేమం తా సిద్ధం సభకు గ్రామగ్రామాల నుంచి వైఎస్సార్ సీపీ అభిమానులు, ప్రజలు లక్షలాదిగా తరలివ చ్చారు. గ్రామాల్లోని ప్రజాప్రతినిధులు నాయకులు స్వచ్ఛందంగా తమ అభిమాన నాయకుడిని చూసేం దుకు, మాటలు వినేందుకు సిద్ధం సభకు చేరుకు న్నారు. సిద్ధం సభకు వెళుతున్న ప్రజలకు దారిపొడ వునా ప్రజలు మజ్జిగ ప్యాకెట్లు, మంచినీరు అంద జేశారు. తమ అభిమాన నాయకుడు సీఎం జగన్మో హన్ రెడ్డికి నీరాజనాలు పలికారు. జై జగన్, వన్స్‌మోర్ సీఎం, మాటిస్తే చేసి చూపిస్తాడంటే.. అం టూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. పార్టీ నేతలు ఏర్పాటు చేసిన వాహనాల్లో స్వచ్ఛందంగా సభా ప్రాం గణానికి తరలివచ్చారు. యువకులైతే తమ ద్విచక్ర వాహనాలు, కార్లలో భారీ ర్యాలీలుగా తమంతట తాముగా సిద్ధమంటూ తరలివచ్చారు.

భారీ మిర్చి దండతో ప్రియతమ నేతకు స్వాగతం

గుంటూరు వెస్ట్: అభిమాన నేతకు ఘన స్వాగతం పలికేందుకు శుక్రవారం చుట్టుగుంట సెంటర్‌కు వచ్చిన ప్రజలతో ఆ ప్రాంతం జన సంద్రాన్ని తలపించింది.

గుంటూరు ఘనుకు పర్యాయపద మైన మిర్చితో భారీ గజమాలను ముఖ్యమం త్రికి వేసేందుకు అభిమానులు సిద్ధం చేశారు. దీంతోపాటు భారీ క్రేన్లకు అమర్చిన తొమ్మిది గజమాలలను కూడా సిద్ధం చేసి ఎండను సైతం లెక్క చేయకుండా గంటల కొద్దీ వేచి ఉన్నారు. సాయంత్రం 6:30 నిమిషాలకు చుట్టుగుంట చేరిన ముఖ్యమంత్రిని చూసేందుకు ప్రజలు ఎంతో ఉత్సాహాన్ని ప్రదర్శించారు. చుట్టుగుంట ప్రాంతం వరకు బస్సు టాప్‌పై కూర్చుని ప్రజ లకు అభివాదం చేసిన జగన్‌మోహన్‌రెడ్డి అక్కడి నుంచి లోపలకు వచ్చి అభిమానులను పలకరించారు. ఒక స్థాయిలో రోప్ పార్టీ, స్థానిక పోలీసులు ప్రజలను అదుపుచేసేందుకు సాధ్యం కాలేదు. అక్కడి నుండి ఆయన నేరుగా రూరల్ ఎంపీపీ ఇంటూరి పద్మావతి అంజిరెడ్డి, నాయకులు మెట్టు వెంకటప్పారెడ్డి, ఎం.వివ భాస్కరరెడ్డి, డి.కిషోర్‌రెడ్డి, ఇంటూరి సాంబశివా రెడ్డి, ఎల్.మల్లిఖార్జునరెడ్డిల ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి క్రేన్ల ద్వారా భారీ పూలమాలను వేశారు. మహిళలు, కార్య కర్తలు విద్యార్థులు పెద్దఎత్తున తరలివచ్చారు. జగన్‌మోహన్‌రెడ్డి బస్సు పైకి ఎక్కి అంద రికీ ఆప్యాయంగా అభివాదం చేశారు.



ముఖ్యమంత్రి కోసం భారీ మిర్చి గజమాలను సిద్ధం చేసిన అభిమానులు

ఇంటర్ ఫలితాల్లో నగర విద్యార్థినుల ప్రతిభ



విద్యార్థినులతో ప్రిన్సిపాల్ సునీత, అధ్యాపకులు



విద్యార్థులతో అనిల్‌కుమార్, వాసుబాబు, శ్రీనివాసు



విద్యార్థినులను అభినందిస్తున్న డైరెక్టర్ ప్రసాద్, ప్రిన్సిపాల్ రోహిణీదేవి

గుంటూరు ఎడ్యుకేషన్: ఇంటర్మీడియెట్ పరీక్ష ఫలి తాల్లో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యా ర్థినులు ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపాల్ జి. సునీత తెలిపారు. సాంబశివపేటలోని కళాశాలలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆమె వివరాలు తెలిపారు. సీనియర్ ఎంపీసీ విభాగంలో ఎస్.గీతా జ్యోతి 964, నమత 901 మార్కులతో పాటు బైపీసీలో షేక్ రిహానా 963, షేక్ రిజ్వానా 954, దుర్గా దేవి 930, ఎం. సౌజన్య 926 మార్కులు, సీఈసీలో భాగ్యలక్ష్మి 922, భావన 894 సాధించి నట్లు వివరించారు. హెచ్ఈసీలో ఎస్.బ్యూలా హెప్సిబా 919, ఎం. శ్రీలక్ష్మి 919 మార్కులు పొం దినట్లు తెలిపారు. జూనియర్ ఇంటర్ ఎంఈసీలో ఎస్. రాజేశ్వరి 480, ఎంపీసీలో షేక్ తస్నీజా సుల్తానా 452, హెచ్ఈసీలో డి. దివ్య 435, బైపీ సీలో పి. దీపిక 414, సీఈసీలో శివదుర్గ 468, మసీ షా కుమారి 469 మార్కులు సాధించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులను అభి నందించారు.

అభ్యుదయ విద్యార్థినుల ప్రతిభ

గుంటూరు ఎడ్యుకేషన్: ఇంటర్మీడియెట్ పరీక్షా ఫలితాల్లో అభ్యుదయ మహిళా విద్యాసంస్థల విద్యార్థినులు ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సి పాల్ బి. రోహిణీదేవి తెలిపారు. లక్ష్మీపురంలోని కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ జూనియర్, సీనియర్ ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ విభాగాల వారీగా 95 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు పేర్కొన్నారు. సీనియర్ ఇంటర్‌లో ఎస్. సారిక 977, జూనియర్ ఇంటర్‌లో బి. లాధియా 447 మార్కులు సాధిం చారని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థినులను కళాశాల డైరెక్టర్ బీఎస్సార్కే ప్రసాద్, అధ్యాపకులు అభినందించినట్లు తెలిపారు.

అర్క విద్యార్థుల సత్తా

గుంటూరు ఎడ్యుకేషన్: ఇంటర్మీడియెట్ పరీక్ష ఫలి తాల్లో అర్క విద్యాసంస్థల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు డైరెక్టర్లు వి.అనిల్‌కుమార్, పి.వాసుబాబు, డీ కె. శ్రీనివాసు తెలిపారు. లక్ష్మీ పురంలోని కళాశాలలో శుక్రవారం జరిగిన కార్యక్ర మంలో వారు మాట్లాడారు. సీనియర్ ఎంపీసీలో దొర్నాల సాయి సుమన్య 464, బైపీసీలో ఆర్యస రెడ్డి 432, సీనియర్ ఇంటర్ ఎంపీసీలో మద్దూరి యశస్విని 987, బైపీసీలో రావినూతల శామ్యూల్ నాథన్ 983 మార్కులు సాధించినట్లు వివరించారు. ఫస్టియర్‌లో 98.4 శాతం, సెకండియర్‌లో 99.2 శాతం ఉత్తీర్ణత సాధించామని తెలిపారు.

ఎన్నికల విధుల్లో అప్రమత్తత అవసరం

జీఎల్వోల సమావేశంలో అదనపు కమిషనర్ రాజ్యలక్ష్మి



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కమిషనర్ రాజ్యలక్ష్మి

నెహ్రూనగర్: ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉం డాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ అద నపు కమిషనర్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి (ఆర్వో) కె. రాజ్యలక్ష్మి స్పష్టం చేశారు. స్తంభాల గార్డ్ సెంటర్‌లోని ఏఎల్ బీఈడీ కళాశాలలో శుక్రవారం బీఎల్‌ఓలు, సూపర్‌వైజర్లు, సెక్టార్, అధికారులతో ఎన్నికల విధులపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్వో మాట్లాడుతూ బీఎల్వోలుగా శిక్షణ పొందుతున్న వారు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో ఎలక్షన్ సెల్‌లో అందించాలని ఆదేశించారు. ఎన్నికల విధులు కేటాయించబడిన వారు ఒకరికొకరు సమ న్వయంతో పని చేయాలన్నారు. సెక్టార్ అధికారు లతో సమన్వయం చేసుకోవాలని, ఫోన్ కాల్స్‌కి రెస్పాండ్ అవ్వడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే బీఎల్‌ఓలకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఎన్నికల విభాగ సూపరింటెండెంట్‌ను ఆదేశిం చారు. పెండింగ్‌లో ఉన్న ఫారం–6 క్లెయిమ్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ శనివారం సాయంత్రానికి సబ్ మిట్ చేయాలని, లేనిపక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వస తులు (ర్యాంపులు, బాత్ రూమ్‌లు, కరెంట్, తాగు నీరు, రూఫ్‌లు, ఫ్లోరింగ్, కుర్చీలు, బల్లలు) ఏర్పాటు చేయాలని తెలిపారు. నడుపాయల కల్పనలో ఎక్కడైనా లోపాలుంటే వెంటనే సెక్టార్ అధికారుల ద్వారా ఇంజినీరింగ్ అధికారులకు తెలి యజేయాలని చెప్పారు. ఎన్నికలు జరిగే సమయం లో బీఎల్‌ఓలు అంతా కేంద్రం దగ్గర, గుర్తింపు కార్డుతో ఉండాలని ఆదేశించారు. తమ పరిధిలోని ఓటర్లందరూ ఓటింగ్‌లో పాల్గొనేలా అవగాహన చేపట్టాలని, గత ఎన్నికల్లో పోలింగ్ శాతానికి మిం చి జరిగేలా బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో ఏఆర్‌ఓలు సీహెచ్ శ్రీనివాస్, నిరంజ న్, ఎస్.శ్రీనివాస్, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ పద్మ పాల్గొన్నారు.

జననేతకు ఘనస్వాగతం పలికేందుకు సిద్ధం

- నేడు మంగళగిరి నియోజకవర్గంలో సీఎం జగన్ మేమంతా సిద్ధం బస్సు యాత్ర
- కాజ టోల్‌గేట్ వద్ద సీఎం జగన్‌కు ఘన స్వాగతం పలికేందుకు సిద్ధమైన పార్టీ శ్రేణులు
- నాయకులతో సమావేశంలో ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు



నాయకులతో సమావేశమైన ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ హనుమంతరావు

మంగళగిరి: మేమంతా సిద్ధం అంటూ ఎన్నికల ప్రచారంలో మంగళగిరి నియోజకవర్గానికి విచ్చే స్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఘనస్వా గతం పలికేందుకు నియోజకవర్గ ప్రజలు సిద్ధమ య్యారు. ఈ మేరకు శుక్రవారం ఆటోనగర్‌లోని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) కార్యాలయం లో నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు హను మంతరావులు దిశానిర్దేశం చేశారు. కాజ టోల్‌గేట్ వద్ద శనివారం ఉదయం మేమంతా సిద్ధం యాత్ర నియోజకవర్గంలో అడుగుపెట్టనున్న నేపథ్యంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి వేలాదిగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై స్వాగతం పలికేం దుకు సిద్ధంగా ఉన్నారన్నారు. అనంతరం ఆత్మకూరు జాతీయ రహదారి వెంటనున్న సీకే కన్వెన్షన్‌లో చేనేత ప్రముఖులు, కార్మికుల ఆత్మీయ సమావేశం లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొంటారని తెలి పారు. నవ సమాజనిర్మాణం కోసం డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్, బాబూ జగ్జీవన్‌రామ్, పూలే వంటి మహనీయుల ఆశయాలు నెరవేర్చేందుకు బడుగు, బలహీనవర్గాలను అధికారంలో భాగస్వా ములను చేసేందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఉన్న రంగాల్లో అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. అందులో భాగంగానే మంగళగిరి నియోజకవర్గాన్ని బీసీలకు కేటాయించారన్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డికి ఘనస్వాగతం పలికేందుకు బీసీలంతా తరలిరా వాలని కోరారు. జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు మునగాల మల్లేశ్వరరావు, దుగ్గిరాల జెడ్పీటీసీ మేక తోటి అరుణ, ఎంపీపీ దానబోయిన సంతోష రూపవాణి, మంగళగిరి, తాడేపల్లి, దుగ్గిరాల పట్టణ, రూరల్ కన్వీనర్లు ఆకురాతి రాజేష్, మల్లెల శ్రీనివాస్ రెడ్డి, బుర్రముక్క వేణుగోపాలరెడ్డి, మున్నంగి వివేకా నందరెడ్డి, దానబోయిన వెంకటేశ్వరరావు(డీవీఆర్), దాసరి వీరయ్య, శృంగారపాటి రత్నం, జేసీఎస్ కన్వీ నర్లు ఈదులమూడి డేవిడ్‌రాజు, ఎండి ఫిరోజ్, ఉన్న వ ఫురెడ్డి బ్రహ్మారెడ్డి, సంజె సునీత, మల్లవరపు సుధారాణి, మురుగుడు సత్యం, ఉట్ల కల్యాణ్, చేనేత సంఘనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వర్షంలోనూ చెదరని అభిమానం



మేడికొండూరు: ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేప ట్టిన మేమంతా సిద్ధం బస్సుయాత్ర శుక్రవారం మధ్యాహ్నం మేడికొండూరు మండలానికి చేరుకొంది. గ్రామానికి వచ్చిన తమ అభిమాన నేతకు క్రేన్ల సహాయంతో నాయకులు గజమాలలు వేసి, పూల వర్షం కురిపించారు. ఉన్నట్లుండి ఒక్కసారిగా జోరుగా వర్షం పడిన ప్పటికీ చెక్కు చెదరని అభిమానంతో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా మహిళలు పెద్ద ఎత్తున వానకు తడుస్తూ బారులు తీరారు. నడవలేని మహిళను చూసి కాన్వాయ్‌ను ఆపి ముఖ్యమం త్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బస్సు దిగి కిందకి వచ్చి ఆమెతో మాట్లాడారు.

అడుగడుగునా అభిమాన వర్షం

తాడికొండ: తాడికొండ నియోజకవర్గం మేడికొండూరు మండలం కొర్రపాడు వద్దకు సీఎం వైఎస్ జగన్ కాన్వాయ్ మధ్యాహ్నం 1 గంటకు చేరుకుంది. పల్నాడు జిల్లా నుంచి గుంటూరు జిల్లాలోకి సీఎం జగన్ కాన్వాయ్ చేరడంతో ఎమ్మెల్యే మేకతోటి సుచరిత, గుంటూరు ఎంపీ అభ్యర్థి కిలారి వెంకట రోశయ్యలు బస్సులోకి ఎక్కి నియోజకవర్గ నాయకులను పరిచయం చేశారు. జెడ్పీటీసీ కందుల సిద్దయ్య గొర్రెపిల్లను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కానుకగా ఇవ్వగా, మండల జేసీఎస్ కన్వీనర్, మైనార్టీ నాయకుడు షేక్ నాసర్ వలి (అబ్బాస్) పవిత్ర ఖురాన్‌ను అందజేశారు. తన్ను చూసేందుకు వచ్చిన ఓ వృద్ధురాలిని సీఎం వైఎస్ జగన్ బస్సుపైకి పిలిచి ఆప్యాయంగా పలకరించి సం క్షేమ పథకాలు, పింఛన్ అందుతున్నాయా లేదా ? అని అడిగి తెలుసుకున్నారు. సీఎం ప్రచార వాహనం బస్సులోకి తాడికొండ మండల అధ్యక్షుడు బొల్లా వెం కటేశ్వరరెడ్డి, ఫిరంగిపురం జెడ్పీటీసీ దాసరి కస్తూరిరాయి, మేడికొండూరు ఎంపీపీ మన్నవ స్వప్న, రాజేష్, మేడికొండూరు మండల అధ్యక్షుడు తాళ్ళూరు వంశీకృ ష్ణలు ఎక్కారు. అనంతరం కొర్రపాడు ఎస్సీ కాలనీ వద్ద స్థానిక మహిళల అభ్య ర్థన మేరకు బస్సును నిలిపి ఆప్యాయంగా పలకరించారు.

వణుకుడు వ్యాధికి జీజీహెచ్‌లో ఉచిత వైద్యసేవలు



గుంటూరు మెడికల్: గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రిలో వణుకుడు (పార్కిన్సన్స్) వ్యాధి లక్షణాలున్న రోగులకు సత్వరమే వైద్య సేవలు అందిస్తున్నట్లు న్యూరాలజీ విభాగా ధిపతి డాక్టర్ అరుణ కుమారి తెలిపారు. న్యూరాలజీ సెమినార్ హాలులో శుక్రవారం వణుకుడుపై రోగులకు అవగాహన కార్య క్రమం నిర్వహించారు. తలనొప్పి, పక్షవాతం, మెదడుకు సంబం ధించిన నరాల వ్యాధులకి సంబంధం ఉంటుందన్నారు. కాలు, చేయి వణుకుతున్న వ్యాధిలక్షణాన్ని గుర్తించి వెంటనే వైద్యుల్ని సంప్ర దిస్తే చికిత్స అందిస్తామని తెలిపారు. నరాల వ్యాధిలకు సంబంధించిన లక్షణాలు గుర్తిస్తే వెంటనే నరాల వైద్యుల్ని సంప్రదించి చికిత్స పొందాలని సూచించారు. మందులు సకాలంలో వాడుకోవాల ని, దానివల్ల వ్యాధి తీవ్రత తగ్గుతుందని వివరించారు. కార్యక్ర మంలో డాక్టర్ బిందు నర్మద, డాక్టర్ రామకృష్ణ పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

తెనాలిరూరల్: జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదా రులు సద్వినియోగం చేసుకోవాలని మండల న్యాయ సేవాధికార సంస్థ ఇన్‌చార్జి చైర్మన్, 6వ అద నపు జిల్లా న్యాయమూర్తి కేపీ బాలాజీ శుక్రవారం ఒక ప్రకటనలో సూచించారు. మే 11వ తేదీన జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌లో కేసులు రాజీ అవడం ద్వారా కక్షిదారులకు ఆర్థిక పరం గానూ వెసులుబాటు కలుగుతుందని, కోర్టుల్లో ఉన్న కేసులను రాజీ చేసుకోవచ్చని తెలిపారు.